విశాలాంధ్ర గుంటూరు జిల్లా

నాటకంతో సామాజిక చైతన్యం..

నేడు నాటకరంగ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : అన్ని సాహిత్య ప్రక్రియల్లో నాటక రంగం అత్యంత శక్తివంతమైన ప్రయోగం. ఆనాటి సామాజిక రాజకీయ ఆర్థిక నైతిక విషయ సమస్తాన్నీ అభి వక్తం చేసేది నాటకం. మరింత బలోపేతమైందని అంటా రు నాటక మేధావులు. వాస్తవికతను కళ్ళకు కట్టినట్లు చూపగలిగే శక్తి ఒక నాటక రంగానికే ఉంది. ప్రజల్లో అవగాహన ఆలోచనను రేకెత్తించేందుకు 'నాటకం' దోహదపడుతుంది. జాతీయోద్యమం తెలంగాణ విమోచ నోద్యమ కాలంలో సాంఘిక దురాచారాలపై రాసిన నాట క, నాటికలు తెలుగు నాటకరంగాన్ని పరిపూర్ణం చేశాయి. నేడు నాటక పరిషత్‌లు ఆహ్వాన నాటకోత్సవాలు ప్రదర్శన లకే పరిమితమై తమ ఉనికిని చాటుతున్నాయి. అలాకా కుండా నాటకాలు జనంలోకి వెళ్లేనే పూర్వవైభవం సాధ్య మౌతుందని రంగస్థల ప్రముఖుల ఆవేదన, అభిప్రాయం.

సంఘ సంస్కర్త, ప్రథమాంధ్ర విమర్శకులు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని తెలుగు నాటకరంగ దినోత్సవంగా ఈ నెల 16వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా వివి ధ సంస్థలు నిర్వహించనున్నాయి. కందుకూరి వీరేశ లింగం పంతులు జయంతిని 2006వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మంగళవారం 16వ తేది నాటక రంగ దినోత్సవం జరుగుతున్న సందర్భంగా పలువురు కళాకా రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. వారి మాటల్లోనే....

తెలుగు నాటక రంగం నవరసభరితం..
పద్మజ ప్రభాకర్, నటి

టీవీల వలన ప్రేక్షకులకు ఆసక్తి కలిగించేలా నాటక ప్రదర్శనలు లేనందు వలనే వాటికి ఆదరణ తగ్గింది. ఏ రసం లేకుండా కేవలం జిమ్మిక్కులతో కాలక్షేపం చేస్తే ప్రజలు చూడరు. రసరంజికంగా నాటకాన్ని మలచగలిగితే ఆదరణకు కొదువుండదు. నాటకాభిమానులు అందరూ సమిష్టిగా ఉద్యమిస్తే నాటక రంగానికి మంచి రోజులొస్తాయి.

నాటకానికి పూర్వ వైభవం రావాలి..
దేవరపల్లి నీలాంబ్రం, నటుడు, గాయకుడు

నాటకం సినిమా కంటే గొప్పది. తెలుగు నాటక రంగానికి పూర్వ వైభవం రావాలి. సినిమాలాగా టికెట్ కొని చూసే స్థాయిలో నాటకాలు ఉండాలి. నాటకం సామాజిక మార్పునకు దోహదపడాలి. ప్రజానాట్యమండలి వంటి సంస్థలు చొరవతో మంచి నాటకాలను ప్రదర్శిస్తాయని ప్రజలు ఆశిస్తున్నారు. యువతరం నాటక రంగంపై ఆసక్తి పెంచుకుంటే మళ్ళీ మంచి నాటకాలు వస్తాయి.

నాటకం సినిమాకంటే గొప్పది..
పీఎస్ఆర్ బ్రహ్మాచార్యులు, దర్శకుడు, నటుడు

క్రమశిక్షణాయుతంగా పద్ధతిగా నాటకాలను ప్రదర్శిస్తే సినిమా, టీవీలను మించి ఆదరణ లభిస్తుంది. సాంఘిక, పౌరాణిక, ఏదైనా ఉత్తమ యితివృత్తం తీసుకోవాలి. కళాకారుల నటనా కేశలం అవసరం. నాటక ప్రదర్శన ఒక తపస్సు లాంటిది. నటీనటులు నిర్వాహకులు కలిసికట్టుగా ప్రదర్శనలిస్తే నాటకాలకు మళ్ళీ మంచి రోజులొస్తాయ్.

నాటకంతోనే చైతన్యం..
ఈపూరి ప్రేమకుమార్, ఇప్టా నటుడు

ప్రజల్లో మార్పు తెచ్చేందుకు వాడవాడలా నాటక ప్రదర్శనలు అవసరం. కళాకారులు, కళాభిమానులు, ప్రభుత్వం ప్రోత్సహించాలి. యువతరం, బాలల నుంచి నటీనటులు తయారుకావాలి. అప్పుడే నాటకరంగం దేదీప్యమానంగా వెలుగొందుతుంది. ప్రతి గ్రామంలో యువతరం ఉత్సాహంగా ప్రజల్లో చైతన్యం కలిగించే నాటక నాటిక, కళారూపాలు ప్రదర్శించాలి.

కళాపరిషత్‌లే వారధులు..
చెన్నకేశవరావు, సినీ, నాటక నటుడు

కళాకారులకు, ప్రేక్షకులకు వారధుల్లా కళాపరిషత్‌లు నిలు స్తాయి. ఒక మంచి నాటకంగాని నాటిక గాని నవ్యాంధ్రప్రదేశ్ నలుమూలలు ఈ మాత్రమైనా వెలుగు చూస్తున్నాయంటే పరిషత్ ప్రదర్శనలు, ప్రభుత్వం కళాభి మానుల సహాయమే కారణం. నాటక ప్రదర్శనశాలలను వాడవాడలా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. అప్పుడే పూర్వ వైభవం సాధ్యం.

ప్రభుత్వ సహాయం కరువు..
ఎంవీ రఘునాధరావు, రచయిత, నటుడు, దర్శకుడు

నాటక రంగానికి ప్రభుత్వ సహాయం కొరవడింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే నాటకరంగం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. నాటక కళారూపాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి వారిలో చైతన్యం తీసుకురావాల్సి ఉంది. ప్రజలు, కళాభిమానులు, కళాకారులు ముందుకు వచ్చి నాటక రంగంపై ఆసక్తి పెంచితే నాటక రంగం దేదీప్యమానంగా వెలుగొందుతుంది.

జంగాల, మస్తాన్‌వలి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి అభ్యర్థిగా గుంటూరు లోక్ సభకు పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న షేక్ మస్తాన్‌వలి విజయాన్ని కాంక్షిస్తూ శారదా కాలనీ, వెంగళరావు నగర్, సంజీవయ్య నగర్‌లలో ఎన్నికల ప్రచారాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, చల్లా మరియదాసు, బందారపు యశ్వం త్, మంగా శ్రీనివాసరావు, 54వ డివిజన్ కార్యదర్శి రాగం నాగరాజు, 48వ డివిజన్ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరావు, నగర సమితి సభ్యులు నూతలపాటి వెంకటేశ్వరరావు, ఆకిటి రామచంద్రుడు, జంగాల చైతన్య, బందెల నాసర్ జీ, రామయ్య, కాంగ్రెస్ నాయకులు షేక్ చిన్న మస్తాన్, బుజ్జి, మౌలాలి, కరీం, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్నికల విధులు కేటాయించబడిన పిఓలు, ఏపిఓలకు సోమవారం స్థానిక ఏసి కళాశాలలో జరుగుతున్న తొలివిడత శిక్షణను కమిషనర్, ఆర్ఓ కీర్తి చేకూరి సోమవారం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎన్నికల విధులపై సీనియర్ మాస్టర్ ట్రైనర్ల ద్వారా అందిస్తున్న శిక్షణను విధులు కేటాయించబడిన అధికారులు శ్రద్ధగా అవగాహన చేసుకుంటూ, పోలింగ్ రోజు ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి వీలుకల్గుతుందని తెలిపారు.

సీఎంపై రాయి దాడి అప్రజాస్వామికం: వై.షేక్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత శనివారం విజ యవాడలోని సింగ్‌నగర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కొంద రు ఆగంతకులు రాయితో గాయపరచటం అప్రజాస్వామికం అని వైఎస్సార్‌సీపీ డాక్టర్ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై.షేక్ అన్నారు. ఈ మేరకు సోమవారం శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్డులో ఉన్న సిటిజన్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం లాంటి అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో ఈ తరహా దాడి చేయటం దారుణమని దుయ్యబట్టారు. నిందితులు ఎంతటి వారైనా సరే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు, న్యూరాలజిస్ట్ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని గుంటూరు జిల్లా డాక్టర్స్ సెల్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మరో ఉపాధ్యక్షులు డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వైఎస్ జగన్‌ను ఆ దేవుడు ఎల్లప్పుడూ కాపాడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సిద్ధం యాత్ర దిగ్విజయంగా జరగాలని డాక్టర్ కోటేశ్వరరావు ఆకాంక్షించారు.

ఐఎన్‌టీఎస్ఓలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మంగళగిరి : జాతీయ స్థాయిలో నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎన్‌టీఎస్ఓ) పరీక్షల్లో విజయవాడ జోన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా నులకపేట శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్ర మంలో జోన్ ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ అభినందించి బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్స్‌ను మౌనిమ, షణ్ముఖ, రాఘవ, అజూబాలు అందుకున్నారు. వారితో పాటు వివిధ కేటగిరిల్లో సుమారు 100 మంది విద్యార్థులు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏజీఎం మురళీ కృష్ణ మాట్లాడుతూ తరగతి గదుల్లో చదువుతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, తద్వారా విద్యార్థులు బహుమతులు సాధిస్తున్నారని చెప్పారు. ప్రతి విద్యార్థి మొబైల్ ఫోన్, టీవికి దూరంగా ఉంటూ విద్యార్థి దశలో కేవలం చదు వుపై మాత్రమే దృష్టి సారించాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.అనిల్ కుమార్, డీన్ బి. శ్రావణ్ కుమార్, కోఆర్డినేటర్ చక్రధర్ ప్రసాద్, ఆర్ఈ రామారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం మంగళగిరి పట్టణ ఫైర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనుటపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, సినిమా థియేటర్లు నివాస సముదాయాలు అపార్ట్మెంట్లు మొదలగు ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు కరపత్రాలను అందించారు. మంగళగిరి ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అపార్ట్మెంట్లలో హాస్పటల్ ఇతర ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు త్వరితగతిన అందుబాటులో ఉన్న వస్తువులతో మంటలను అదుపు చేయాలని లేనియెడల పెను ప్రమాదం జరగవచ్చని ప్రజలకు సూచనలు ఇచ్చారు.

వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి కొత్తూరు సచివాలయ కన్వీనర్లు దార్ల హేమ పద్మజ, దొంతి రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, తాళ్లూరి ప్రభాత్ కుమార్ ఆధ్వర్యంలో కొత్తూరు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జగన న్నకు అండగా ఉండాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గుంటూరు పార్లమెంటరీ అభ్యర్థిగా కిలారి వెంకట రోశయ్య, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థినిగా మురుగుడు లావణ్య పోటీ చేస్తు న్నారని వీరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సయ్యద్ యూసుఫ్, హుస్సేన్, కందుల వెంకయ్య, నాగమణి పాల్గొన్నారు.

బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఈవీఎంలను రద్దు చేసి, బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ జలీల్ అన్నారు. సోమవారం మంగళగిరి నగరంలోని ఐబీఎస్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తాయని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి గెలవాలనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం ఉన్నట్లుగా తెలిపారు. అందువలన 2024 సార్వత్రిక ఎన్నికలు బ్యాలెట్ ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని చెప్పారు. వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యకు, టీడీపీ అభ్యర్థి నారా లోకేష్‌కు ఓటు వేసిన ఉపయోగముండదని అన్నారు. తమ పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, సామాజిక వర్గానికి చెందిన పేద ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపిస్తారని అన్నారు. నియోజవర్గంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, తాను ఎమ్మెల్యేగా గెలిస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సైదా, సయ్యద్, ఖమురున్నిస, షేక్ బాషా, సయ్యద్ రిజ్వానా, పి.సాంబశివరావు, షేక్ గబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఉపాధి కూలీల ఫిర్యాదు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: పేదలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వాలు కల్పించిన ఉపాధి పథకంలో అక్రమాలు జరుగుతున్నాయని కూలీలు సోమవారం ఎంపిడివోకు ఫిర్యాదుతో కూడిన వినతి పత్రం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల చేస్తున్న కూలీలకు సక్రమంగా మస్టర్ వేయకుండా ఫీల్డ్ అసిస్టెంట్ పచ్చల విజయ్‌కుమార్ అక్రమాలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండలంలోని హౌస్‌గణేష్ గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు సోమవారం ఎంపిడివో జె.విమాదేవికి ఫిర్యాదు చేశారు. ఇదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన అక్రమాలకు సంబంధించి ఆన్‌లైన్ మస్టర్ లిస్టును అందజేశారు. ప్రతి దినం పనికి వచ్చే కూలీలకు పని దినాలు తగ్గించడం అదేవిధంగా పనికి రాని వారికి పనులు చేసినట్లు మస్టర్‌లు వేసి అక్రమాలకు పాల్పడుతున్నాడని కూలీలు వాపోయారు. పీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఎంపిడివో కూలీలకు చెప్పారు. అలాగే తమ పనులు ముగిసే సమయానికి పొటోలు తీయడానికి సర్వర్ రాక మధ్యాహ్నం ఎండకు తట్టుకోలేక నీరసించి పోతున్నామని ఈ సందర్భంగా తెలియ జేశారు.

పీవో, ఏపీవోలకు శిక్షణ

విశాలాంధ్ర-మంగళగిరి: నియోజకవర్గంలో ఎన్ని కల విధులు కేటాయిం చిన ప్రిసైడింగ్ అధికా రులు, అసిస్టెంట్ ప్రిసై డింగ్ అధికారులు సోమ వారం మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో 8 మంది మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. మొదటి రోజు 317 మంది ప్రిసైడింగ్ అధికారులకు డిస్ట్రి బ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున ఏ విధంగా విధులు నిర్వర్తించాలో అని హ్యాండ్స్ ఆన్ ట్రెనింగ్ ఆఫ్ ఈవీఎం గురించి వివరంగా ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వాహించారు. కార్యక్రమాన్ని మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి సంయుక్త కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు.

తాడిశెట్టి మురళీమోహన్‌కు అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా నియ మంతులైన మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీమోహ న్‌ను ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి, పలువురు మైనార్టీ నాయకులు సోమ వారం గుంటూరులోని ఆయన స్వగృ హంలో కలసి శాలువ, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాజావలి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉండే వ్యక్తి తాడిశెట్టి మురళీమోహన్ అని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్‌గా పని చేసిన సమయంలో నగరాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఏ పదవి ఉన్నా లేకున్నా అందరికీ అందుబాటులో ఉంటూ పేద వర్గాల సమస్యల పరిష్కారా నికి రాజీలేని పోరాటం చేసే వ్యక్తికి టీడీపీలో పదవి రావటం హర్షణీయమని కొనియాడారు. అనంతరం తాడిశెట్టి మురళీ మాట్లాడుతూ తాను పదవిలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బీజేపీ మైనార్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ బాషా, షేక్ సిరాజ్, షేక్ షాకీర్, యాసీన్ పాల్గొన్నారు.

నియోజకవర్గ ఏర్పాటుకు కలిసి రావాలి

విశాలాంధ్ర-పెదకాకాని: పెదకాకాని నియోజకవర్గ ఏర్పాటు కోసం రాజ కీయ పార్టీలు అన్నీ కలిసి రావాలి అని పెదకాకాని శాసనసభ నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ బోయపాటి వెంకటరమణ సోమవారం ఒక ప్రకట నలో తెలియజేశారు. 1962లోనే పెదకాకాని శాసనసభ నియోజకవర్గంగా వర్ధిల్లిందని, ఆనాడు జరిగిన ఎన్నికలలో గింజుపల్లి బాపయ్య పెదకాకాని నియోజకవర్గ నుండి శాసనసభకు ఎన్నికయ్యారని గుర్తు చేశారు. తదనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా పెదకాకాని మండలం పలు నియోజకవర్గాలలో అంతర్భాగమైందన్నారు. 2026లో జరిగే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా తిరిగి పెదకాకానిని అసెంబ్లీ నియోజకవర్గంగా మార్చాలని డిమాండ్ చేశారు.

యథేచ్ఛగా టీడీపీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన

విశాలాంధ్ర-గుంటూరు : పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ యథేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతోందని వైసీపీ లీగల్ విభాగం సోమవారం ఫిర్యాదు చేసింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల అధికారి రాజ్యలక్ష్మిని కలిసి సోమవారం ఈ మేరకు ఫిర్యాదు అందజేసింది. పిల్లుట్ల బాబూరావు తదితరులు ఈ ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన సాయంత్రం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గల్లా మాధవి ముత్యాలరెడ్డి నగర్‌లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారని తెలిపారు. ఆ సమయంలో ఆ ప్రాంతం అంతా తీన్మార్ తప్పెట్లతో అలజడి సృష్టించారని పేర్కొన్నారు. బాణసంచా పేలుళ్లు యథేచ్ఛగా కొనసాగించారని తెలిపారు. ఇవన్నీ ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఎన్నికల నియమావళిని అనుసరించి మాధవిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరాడంబరత వినాయకుడు, సాయిబాబాల మార్గం

విశాలాంధ్ర-గుంటూరు : నిరాడంబరతే తమ మార్గంగా వినాయకుడు, సాయిబాబా ఈ లోకానికి చూపారని మంత్రి విడదల రజిని తెలిపారు. పట్టాభిపురం, పాత గ్లూకోజ్ ఫ్యాక్టరీ రోడ్డులో సోమవారం శ్రీ మహాగణపతి, సాయినాథుని వాయుప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి విడదల రజిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినాయకుడు, సాయిబాబా మహిమలు ఎంతో గొప్పవని తెలిపారు. ఏ దేవుడైనా ప్రేమ, కరుణ, దానం.. లాంటి వాటి గురించే చెబుతారని పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణ, విధులు, బాధ్యతలపై అవగాహన ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికలు నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ప్రిసైడింగ్ అధికారులకు (పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు (ఏపీఓ) నిర్వ హిస్తున్న మొదటి శిక్షణ కార్యక్రమాలను మంగళగిరిలో నిర్మల ఫార్మసీ కళాశాలలో మంగళగిరి రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి, గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మితో కలసి కలెక్టర్ పరిశీలించారు. పీవోలకు, ఏపీవోలకు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. కలెక్టర్ శిక్షణ పొందుతున్న పీఓలు, ఏపీవోలతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ లక్ష్యమైన జీరో రీపోల్ సాధించాలంటే ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌లలో ప్రిసైడింగ్ అధికారులు బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పీవోలు, ఏపీవోలు ఎన్నికల తేదికి ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఈవీఎం యూనిట్లు, స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాలు పరిశీలించుకోవాల్సిన విధానం, ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్, యాక్చువల్ పోలింగ్ నిర్వహణకు పాటించాల్సిన మార్గదర్శకాలు, ఇతర ప్రక్రియలపై శిక్షణను ఇవ్వటం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని అవగాహన పొందిన వారు ఎన్నికల రోజు విధులు సులభంగా నిర్వహించటం సాధ్యం అవుతుందన్నారు. పీవోలకు, ఏపీవోలకు శిక్షణ కేంద్రాలలో పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు. ఏఆర్వోలు, డీసీపీ ఎన్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజాదరణ లేకే మరో కొత్త డ్రామా: సురేష్

విశాలాంధ్ర-పెదకాకాని: సిద్ధం యాత్రకు ప్రజాదరణ లేక కిరాయికి డబ్బులిచ్చి జనాన్ని తరలించినా ఫలితం లేదని ఓడిపోవడం ఖాయమని భరించలేక కోడి కత్తి డ్రామా మాదిరిగా వైసీపీ నేతలు గులకరాయి డ్రామా మొదలెట్టారని టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ అన్నారు. సోమవారం పెదకాకాని టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డికి చిన్న రాయి తగిలితే నానా యాగీ చేస్తున్న వైసిపి నేతలు దళిత డాక్టర్ సుధాకర్‌ను అన్యాయంగా నడిరోడ్డుపై ఉగ్రవాదులు టెర్రరిస్టుల మాదిరిగా కొట్టినప్పుడు, చీరాలలో ఎరిచర్ల కిరణ్ కుమార్ అనే దళితుడిని మాస్క్ లేదని ప్రాణాలు బలిగొన్నప్పుడు, పల్నాడులో రామచంద్రయ్య యాదవ్‌ని జై జగన్ అనలేదని వైసిపి గూండాలు హత్య గావించినపుడు, బాపట్లలో అమర్నాథ్ గౌడ్ బిసి బాలుడిని పట్టపగలే పెట్రోల్ పోసి తగలపెట్టిన పుడు కనీసం స్పందించలేని వైసిపి కుహనా మేధావులు రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై బురదజల్లుతూ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యానాది ఆదివాసీల సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్, టిడిపి సీనియర్ నేతలు లింగంగుంట సాల్మన్ రాజు, ఆత్మకూరి వెంకటేశ్వర్లు, బెజ్జం గోపాలకృష్ణ, బండ్లమూడి లాజర్, కోలాటపు మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ది తుస్సు యాత్ర

విశాలాంధ్ర-తాడేపల్లి: ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న యాత్ర బస్సుయాత్ర కాదని అది తుస్సు యాత్ర అని టీడీపీ తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. సోమవారం కుంచనపల్లి టీడీపీ మండల కార్యాలయంలో టిడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అమరా సుబ్బారావు మాట్లాడుతూ జగన్ బస్సు యాత్రకు ఆదరణ లేకపోవటంతో తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన ఆదేశాలతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. వివేకానంద రెడ్డి హత్యపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో జరుగుతున్న చర్చను దృష్టి మళ్లించడానికే రాళ్ల దాడి చేయించుకున్నారని అన్నారు. వైసిపి పార్టీ శవ రాజకీయాలతో పుట్టిన పార్టీ అని విమర్శించారు. తాడేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తాడేపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, దొప్పలపూడి జ్యోతిబసు, బొర్రా కృష్ణ వందన, మేకల రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై జరిగిన ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేసిన సహకరించిన అన్ని జిల్లాల బీసీ నేతలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు సోమవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. అంతిమంగా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) కూటమి విజయానికి కృషి చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని కూటమి తరఫున పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కేశన శంకర్రావు పిలుపునిచ్చారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర-తాడేపల్లి: కొత్తూరుకు చెందిన వీరభద్ర వెంకట అప్పారెడ్డి సోమవారం కనిపించడం లేదంటూ వారి కుమారుడు నాగిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని ఆచూకీ తెలిస్తే 86888 31355 తెలియజేయగలరని ఎస్సై రమేష్ కోరారు.

సంక్షేమ పథకాలతో పేదరికం పోదు : పెమ్మసాని

విశాలాంధ్ర-తుళ్లూరు: అభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేవలం సంక్షేమ పథకాల అమలుతోనే పేదరికం పోదని గుంటూరు పార్లమెంట్ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తాడికొండ అసెంబ్లీ నియోజక వర్గ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, బిజెపి, జనసేన నాయకులతో కలిసి పెమ్మసాని మండలంలో ఎన్నికలను పురస్కరించుకుని రోడ్ షో నిర్వహించారు. పెదపరిమి, నెక్కల్లు, అనంతవరం, వడ్డమాను, హరిశ్చంద్ర పురం, బోరుపాలెం, దొండపాడు గ్రామాల్లో రోడ్డు షో నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం, పెద్ద పరిమిలో వైఎస్ఆర్సిపి మండల మాజీ అధ్యక్షులు మాదల మహేంద్ర టిడిపిలో చేరారు. అలాగే దొండపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ కొమ్మినేని శివయ్య, వారితో పాటు 50 మంది టిడిపిలో చేరారు. సంక్షేమ పథకాల అమలుకు టిడిపి వ్యతిరేకం కాదని, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం టిడిపి లక్ష్యమన్నారు. రైతు దీక్షా శిబిరాల వద్దకు వెళ్లి రైతులను పలుకరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనేకుల సుబ్బారావు, నూతలపాటి రామరావు, పుట్టి రామచంద్రరావు, మారధాని గుర్నాధం, రైతు జెఎసి నాయకులు పువ్వాడ సుధాకర రావు, జనసేన, బిజెపి నాయకులు యర్రగోపు నాగరాజు, కంతేటి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సుచరిత ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం తాడికొండ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేకతోటి సుచరిత తాడికొండ శివారు బడేపురం గ్రామంలో ఘన స్వాగతం పలికారు. ఇంటింట ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీ, గరువుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసీపీకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో వైసీపీ నాయకులు బి.వెంకటేశ్వర రెడ్డి, బెజ్జం సాయి ప్రసాద్, ఆళ్ల హనుమంతరావు, బండ్ల పున్నారావు, ఉయ్యూరు వెంకటరెడ్డి, మాదాసు రతనకుమారి, ఏసురత్నం, పసుపులేటి ఆనంద్, షేక్ మండూరి హుస్సేన్, బోడపాటి సుశీల, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వరం.. ఓ గొప్ప వరం

- ఆలోచనల వెల్లడికి దోహదం
- నేడు 'ప్రపంచ వాయిస్' దినోత్సవం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవ స్వరం ఒక గొప్ప వరం. స్వరాన్ని విభిన్న రీతుల్లో పలికించే శక్తి ఒక్క మానవులకే పరిమితమై ఉంది. ఏ జీవరాసులలో లేని వోకల్ లీగమెంట్ అనే కండరం మానవుల స్వర నాడులలో మాత్రమే పరిమితం అవ్వటం దీనికి ముఖ్య కారణం. ముఖ్యంగా స్వరంపైనే ఆధారపడి జీవించే వారిలో (ప్రొఫెషనల్ సింగర్స్, లాయర్స్, టీచర్స్, రాజకీయ వేత్తలు మొదలగు) చిన్న స్వర సమస్య కూడా పెద్ద సమస్య కాగలదు. ముఖ్యమైన వాయిస్‌ను జాగ్రత్తగా చూసు కునే మార్గాలతో పాటు వాయిస్ సంబంధిత రుగ్మతలకు దారి తీసే ప్రమాదాల గురించి.. ఆధునిక ట్రీట్‌మెంట్ విధానాలను తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న ప్రపంచ వాయిస్ దినోత్సవాన్ని జరుపుతుంటారు.

1999 సంవత్సరంలో బ్రెజిల్ మొదటిసారిగా ప్రపంచ వాయిస్ దినోత్సవాన్ని బ్రెజిలియన్ నేషనల్ వాయిస్ డేగా జరుపుకుంది. క్రమంగా అర్జెంటీనా, పోర్చుగల్ వంటి దేశాలు ఏప్రిల్-16ను పాటించడం ప్రారంభించాయి. దీనిని అంతర్జాతీయ వాయిస్ డేగా పిలుస్తారు. 2002 నుంచి అమెరికన్ అకాడమీ ఆఫ్ ఒటోలారిన్జాలజీ హెడ్ అండ్ నెక్ సర్జరీ, యూఎస్ ఈ రోజును అధికారికంగా పాటించడం ప్రారంభించినప్పుడు, పేరు ప్రపంచ వాయిస్ డేగా మార్చబడింది. మన దేశంలో 2003లో మొదటిసారిగా అసోసియేషన్ ఆఫ్ ఫోనో సర్జన్స్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రప్రథముగా సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూర్‌లోని శ్రీ సత్య సాయి ఈఎన్‌టీ, వాయిస్ క్లినిక్‌లో ప్రపంచ వాయిస్ దినోత్సవం ప్రారంబించబడింది.

స్వరాన్ని ఎలా రక్షించుకోవాలి ?

ప్రవర్తనా, జీవనశైలి మార్పుల ద్వారా వాటి కారణాలకు చికిత్స చేయడం ద్వారా చాలా వాయిస్ సమస్యలను పరిష్కరించవచ్చు. స్వరానికి అత్యంత ప్రమాదాకారులు ధూమపానం, మద్య పానం. వాటిని పూర్తిగా మానేయడం ఉత్తమం. తప్పనిసరిగా తీసుకోగల వాయిస్ జాగ్రత్తలలో ఇది మొదటి అడుగు. డీహైడ్రేషన్, కెఫిన్, ఆల్కహాల్ రెండూ గొంతు, స్వరపేటిక నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఈ నేపథ్యంలో వాటిని నివారించడం మంచిది. అది సాధ్యం కాకపోతే నీటిని తీసుకోవడం కొనసాగించాలి. స్వర తంతువులు బాగా హైడ్రేటెడ్‌గా ఉండటం వల్ల స్వర సమస్యలకు దూరంగా ఉంచవచ్చు. రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు త్రాగాలి. శీతాకాలంలో ఇంట్లో హ్యూమిడిఫైయర్ ఉపయోగించడం కూడా సహాయపడు తుంది. సిట్రస్ పండ్లు, టమోటాలు, వెల్లుల్లి, సోడాలు, రెడ్ వైన్ వంటి వాటికి దూరంగా ఉండాలి. బదులుగా విట మిన్లు-ఏ, ఈ(బచ్చలి కూర, గింజలు) కలిగి ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. వాయిస్‌కు కూడా విశ్రాంతి అవసరం.

స్వర సమస్యలకు ఫోనో సర్జరీ..

స్వర సమస్యలకు చేసే సర్జరీనే ఫోనో సర్జరీ అంటారు. స్వర నాడుల పెరాలిసిస్ వల్ల స్వరం కోల్పోయిన వారికి.. తైరాయిడ్ ఆపరేషన్ తరువాత స్వరం కోల్పోయిన వారికి.. మగవారిలో ఆడగొంతు ఉన్నవారికి.. సెక్స్ మార్పిడి చేయించుకున్న వారిలో వాయిస్ మార్పిడికి (Trans Voice Surgery)ఫోనా సర్జరీ ఉపయోగపడుతుంది. లేజర్ లారీ నజేయల్ ప్రొసీజర్స్ స్వరనాడులలో ఏర్పడ్డ పాలిప్స్, కణుతులకు ఆపరేషన్ అవసరం లేకుండా పేషంట్ మాట్లాడుతున్న సమయములోనే లేజర్‌తో తీసివేసే విధానం ఇప్పుడు ఇండియాలో మెలోడీ వాయిస్ క్లినిక్ (హైదరాబాద్,గుంటూరు)లో మాత్రమే అవకాశం ఉంది. ఈ స్పెషాలిటీ ద్వారా మెదడులో నరాల జబ్బు వల్ల కానీ, కాన్సర్ వల్ల గానీ ఆహారం మింగలేని వారికి థెరపీ ద్వారా సరిచేసే అవకాశమున్నది.

స్వరం లేని జీవితాన్ని ఊహించలేం..
డాక్టర్ ఫణీంద్ర కుమార్, వాయిస్ సర్జన్

స్వర సమస్యలతో బాధపడే వారు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి బాధపడుతుంటారు. స్వరం మానవులకు దేవుడు ఇచ్చిన గొప్ప వరం. నేటి సమాజంలో స్వరానికి, కమ్యూనికేషన్స్‌కి ఎంతో ప్రాముఖ్యత ఉంది. వాయిస్ లేకుండా జీవితాన్ని గడపడం ఊహించగలమా ?మన స్వరం మన ఆలోచనలను వెల్లడిస్తుంది. అలాగే మన దైనందిన విధులు సరైన పద్ధతిలో నిర్వహించబడుతున్నాయని నిర్ధారించుకోవడంతో పాటు మనం మనంగా ఉండేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

వైసీపీ ఎన్నికల ప్రచారం ముమ్మరం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక 13వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కోడలు బొల్లా స్వప్న పర్యటించారు. 25వ వార్డులో బొల్లా బ్రహ్మనాయుడు కుమార్తె మణికుమారి పర్యటించారు. ప్రతి గడపకు వెళుతూ ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ, వారి కుటుం బంలో ఒకరిగా వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ వినుకొండ శాసనస భ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా గెలవాలని, అందుకు మీ సహాయ సహకారాలు ఓటు రూపంలో ఫ్యాన్ గుర్తుకు వేసి సహకరించాలని కోరారు.

మోటారు సైకిల్ దగ్ధం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ దగ్ధం చేసినట్లు తరుణ్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే తుమ్మలచెరువు గ్రామానికి చెందిన తరుణ్ రెడ్డి తన మోటార్ సైకిల్‌ను ఇంటి ముందు నిలిపి ఉంచినట్లు తెలిపారు. అర్ధరాత్రి 1గంట ప్రాంతంలో పెద్ద మంటలతో వాహనం తగలపడటాన్ని చుట్టు ప్రక్కల వారు అరుపులుతో ఇంట్లో నిద్రిస్తున్న తాము మేల్కొనటం జరిగిందన్నారు. తాము నిద్ర లేచే సరికి తన మోటార్ సైకిల్ పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. తాను వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. తన ఎదుగుదలను ఓర్వలేని కొందరు వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని ఆయన తెలిపారు. వాహనం దగ్ధం విషయమై పిడుగురాళ్ల పోలీస్‌లకు ఫిర్యాదు చేయనున్నట్ల తెలిపారు.

మూతపడ్డ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం

విశాలాంధ్ర-విజయపురి సౌత్: మాచర్ల మండలం కొప్పునూరులో రాత్రి వేళల్లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మూసివేస్తుండంతో స్థానికులు ఇబ్బందులకు గురవు తున్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటల పాటు పనిచేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినా గ్రామాల్లో మాత్రం అమలుకావడం లేదు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు పగలు వేళల్లో మాత్రమే తెరుస్తూ రాత్రి వేళల్లో సిబ్బంది తాళాలు వేసి ఇళ్లకే పరిమితం అవుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు రాత్రి వేళల్లో అనారోగ్య సమస్యలు వస్తే మాచర్ల కు తరలివెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యల పై గ్రామస్తులు పలు మార్లు పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం.

చెరువులు నింపుతున్నాం: ఎంపీడీఓ

విశాలాంధ్ర-పెదకూరపాడు: వేసవికి మంచినీటి చెరువుల ఏండి పోవటంతో ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ కాలువ నుండి ప్రజల దాహర్తీ తీర్చ డం కొరకు మంచినీటి చెరువులు నింపుతున్నట్లు ఎంపీడీవో మల్లేశ్వరి తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ పంచాయతీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు మంచినీళ్లు నింపేందుకు చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. సోమవారం వివిధ గ్రామాల్లో చెరువులను పరిశీలించారు.

బాల్య వివాహాలు అడ్డుకున్న ఐసీడీఎస్

విశాలాంధ్ర-గురజాల: మండలంలోని గొట్టిము క్కల గ్రామంలో బాల్య వివాహం జరుగుతుంది అని చైల్డ్ హెల్ప్ లైన్ వా ట్సాప్ ద్వారా అందుకున్న కంప్లైంట్ కు స్పందించిన మండల ఐసిడిఎస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని నిశ్చితార్థాన్ని ఆపివేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి గ్రామ పెద్దల సమక్షంలో బైండోవర్ రాయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రుక్సానా బేగం, సూప ర్వైజర్ అరుణశ్రీ, డిసిపియు కౌన్సిలర్ శ్రీనివాసరావు, హెడ్ కానిస్టే బుల్ సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-గురజాల: మండలంలోని చర్లగుడి పాడు గ్రామంలో తెలు గుదేశం పార్టీకి చెందిన 15 కుటుంబాలు సోమ వారం వైసీపీలోకి చేరారు. వైస్ ఎంపీపీ వేముల చలమయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పేదలకు చేసే సంక్షేమం, అభివృద్ధి చూసి ప్రజల్లో మార్పు చెంది ఈరోజు పార్టీకి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించి మరొక్కసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కెవి), కావూరి అంజిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: అంబేద్కర్ జయంతి వారోత్స వాల్లో భాగంగా ఆదివారం రాత్రి రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సభ్యులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిపుణుడిగా, భారతదేశ న్యాయశాఖ మంత్రిగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఐదుగురు పేద విద్యార్థినులకు రోటరీ వారు రూ.25వేలు విలువ చేసే సైకిళ్లను ఉచితంగా బహూకరించారు. రోటరీ క్లబ్బు పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతుందన్నారు. ఇటీవల ఉగాది ఉత్సవాల వేడుకల్లో భాగంగా కవులను సన్మానించడంతోపాటు పలు రంగాల్లో సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్న పలువురిని సన్మానించి కొత్త సాంప్రదాయానికి తెర తీశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ అధ్యక్షులు చిరుమామిళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి గుత్తా గురునాథం, ట్రెజరర్ నాయబ్ రసూల్, రోటరీ జిల్లా 3150అసిస్టెంట్ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు ముత్తినేని గిరిబాబు, పెనుగొండ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, బ్యాంకు బాలరాజు, ఏరువ వెంకట నారాయణ, షేక్ బాజీ, న్యాయవాదులు జ్ఞానేశ్వరరావు, ఎన్.రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : సాధారణ ఎన్నికల నేపథ్యంలో పీఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివ శంకర్ అన్నారు. స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో జరిగిన సాధారణ ఎన్నికలపై పీఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లుకు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసం పీఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లుకు కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని, ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర ఎంతో కీలకమన్నారు. శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకొని ఉండాలన్నారు. సజావుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులను నిర్వర్తించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గ దర్శకాల ప్రకారం అందజేసిన పీపీటీ అండ్ హ్యాండ్ బుక్ పూర్తిగా చదివి అర్థం చేసుకుని, ఈవీఎం మిషన్లలో బాలెట్ యూనిట్, వీవీ ప్యాడ్, కంట్రోల్ యూనిట్ అనుసంధాన ప్రక్రియ, పోలింగ్ డే రోజు మాక్ పోల్ ప్రక్రియ, ముఖ్యంగా పలు పత్రాలు నింపే విధానం గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలను..ప్రీ పోల్, పోలింగ్ దాని తర్వాత చేయాల్సిన పనులను నిబంధనలను సంపూర్ణంగా వివరించారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి, చేయకూడనివి స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో, పీఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

అశాంతి, అల్లర్లు, హింసను ప్రోత్సహిస్తున్న చంద్రబాబు: అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై విజయవాడ నడిబొడ్డున జరిగిన రాళ్ల దాడితో రాష్ట్ర నివ్వెరపోయిందని, జగన్‌పై విసిరే ప్రతి రాయి తెలుగు ప్రజల గుండెలపై పడినట్లేనని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన ప్రతిపక్షాలను విమర్శించారు. ఎన్నికల ముందు జగన్ సింపతి కోసం డ్రామాలు ఆడుతున్నారని బాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాదరణ కలిగిన ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని, వైసీపీ సింపతీ కోసం డ్రామాలు ఆడాల్సిన దుస్థితి లేదని హెచ్చరించారు. అధికారం లేకుండా బాబు బతకలేడని, అధికారం కోల్పోతే సహించలేడన్నారు. ముగ్గురు కలిసి కూటమిగా వచ్చినా అధికారంలోకి రాలేమని తెలిసి చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. జగన్ ఈసారీ గెలిస్తే కుమారుడు లోకేష్ రాజకీయ భవిష్యత్తు అంధకారం అవుతుందని, కుమారుడు కోసమే రాష్ట్రంలో అశాంతి, అల్లర్లు సృష్టించి, హింసను ప్రోత్సహిస్తున్నారని అంబటి ఆరోపించారు. ఒంటరిగా గెలవలేక కాపుల ఓట్ల కోసం పవన్‌ను చేర్చుకొని, కేంద్రం సహాయం కోసం మోదీతో జత కట్టాడన్నారు. పొత్తులతో సీట్ల పంపకాలలో తేడాతో వ్యవహారం బెడిసి కొట్టిందని విమర్శించారు. ఈ ఐదేళ్లలో అధికారంలో లేకపోతే ఆయన సామాజిక వర్గం లక్షల కోట్లు కొల్లగొట్టే ఆకాశం లేక నష్టపోయారని బాబు ఆవేదన చెందుతున్నారని ఆరోపించారు. జగన్‌ను అధికారంలో నుంచి దించడమే లక్ష్యంగా కుయుక్తులు పన్నుతున్నారన్నారు. నాదెండ్ల మనోహర్ లంచగొండి అని, తెనాలిని సర్వనాశనం చేస్తాడని అక్కడ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. బీజేపీతో జత కలిశాం కాబట్టి ముస్లిం, క్రిస్టియన్‌లు ఓట్లు వేయరని పవన్ కళ్యాణ్ తెనాలి సభలో మాట్లాడినట్లు అంబటి గుర్తుచేశారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ మండల, నియోజకవర్గ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

జీవీ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక 24 వార్డులో టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రానున్నది తెలుగుదేశం పార్టీ అని ప్రజలు ప్రశాంతంగా జీవించే అవకాశం వస్తుందన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఈ ఐదేళ్ల కాలంలో ఎటువంటి అభివృద్ధి చేయకపోగా పట్టణం చుట్టూ భూ కబ్జాలు చేసి వందల ఎకరాలు హస్తగతం చేసుకున్నాడని విమర్శించారు. తన హయాంలో తాగునీటి పథకానికి రూ.160 కోట్లు నిధులు కేంద్రం నుంచి తీసుకురాగా, ఆనాడు ఎన్నికల కోడ్ రావడంతో పనులు మధ్యలో ఆగిపోయాయని. అయితే ఈ ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ఆ పనులు పూర్తి చేయకుండా. కమిషన్లకు కక్కుర్తి బడి వచ్చిన కాంట్రాక్టర్లందర్నీ భయపెట్టిన కారణంగా వారు పనులు చేయకుండా వెళ్లిపోయారని అన్నారు. తమ ప్రభుత్వం రాగానే పథకం పూర్తిస్థాయిలో పూర్తిచేసి ప్రతి ఇంటికి రోజు కుళాయిల ద్వారా మంచినీరు సరఫరా చేస్తామని ఆయా ప్రాంతాల ప్రజలకు హామీ ఇస్తూ జీవి ముందుకు సాగారు. అలాగే స్థానిక 24 వార్డు ఖజానాబావి నందు జీవీ ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కుటుంబం శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ ద్వారా గత 30 ఏళ్లుగా రాజకీయ, కులమతాలకతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. వినుకొండ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు టీడీపీ అభ్యర్థి జీవి ఆంజనేయులు, పార్లమెంటు అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని లీలావతి ప్రజలను అభ్యర్థించారు. జీవి ఆంజనేయులు కుమారుడు గోనుగుంట్ల హరీష్ బాబు సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

అధినేతకు కొమ్మాలపాటి శ్రీధర్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : నాపై నమ్మకంతో నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షుడుగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూ ర్వక కృతజ్ఞతలు కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

ఉచిత సెల్‌ఫోన్ శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల : హైదరాబాద్ అభయ ఫౌండేషన్ వారి సహకా రంతో మాచర్ల సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సోమ వారం పట్టణంలోని సత్యసాయి ఆరోగ్య కేంద్రంలో మొబైల్ రిపేర్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అభయ ఫౌండేషన్ డైరెక్టర్ పీఎస్ఆర్ మూర్తి హాజరై మొదటి బ్యాచ్‌గా 15 మంది నిరుద్యోగ యువకులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ పట్టణంలో శ్రీ సత్య సాయి సేవ సమితి సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అలాగే అభయ ఫౌండేషన్ సహకారంతో శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు మొబైల్ శిక్షణ తరగతులు ప్రారంభించడం సంతోషకరమని, శిక్షణ పొందే యువకులకు ఇది ఒక చక్కటి అవకాశ మన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ కన్వీనర్ అక్కినేని అనిల్ కుమార్, శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, సత్య సాయి సేవా సంస్థల డిస్టిక్ ఐటి కో-ఆర్డినేటర్ నాగ సురేష్ కుమార్, ట్రైనర్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి టీడీపీ, జనసేన కీలక నేతలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గంలో టీడీపీ, జనసేన కూటమికి బిగ్ షాక్ తగిలింది. అచ్చంపేట మండలంలో టీడీపీ, జనసేన పార్టీలకు పెద్ద దిక్కుగా ఉన్న క్రియాశీలక నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పెదకూరపాడు అచ్చంపేట మండలంలో టీడీపీకి పెదకూరపాడు ముస్లిం సోదరులు బలంగా ఉన్న సీనియర్ నాయకుడు లక్ష్మిశెట్టి పార్థసారథి, మలిశెట్టి నాగేశ్వరరావు, అచ్చంపేట మాజీ ఎంపీటీసీ ఏపూరి రాంబాబుతో పాటు జనసేన పెదకూరపాడు నియోజకవర్గ అధికార ప్రతినిధి దేశెట్టి అనంతరామయ్య, జనసేన అచ్చంపేట అధ్యక్షుడు నీలం ప్రసాద్, అచ్చంపేట మండలం జనసేన ఉపాధ్యక్షులు మన్నెం జనార్ధన్ పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మిశెట్టి పార్థసార మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కుటుంబంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్య శంకరరావు మాట్లాడుతూ పూటకో మాట చెప్పే చంద్రబాబు వైఖరితో టీడీపీ కార్యకర్తలు, పవన్ కల్యాణ్ పార్ట్ టైమ్ పాలిటిక్స్‌తో జనసేన కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈదా సాంబిరెడ్డి, బెల్లంకొండ మీరయ్య, మస్తాన్ షరీఫ్, కంకణాల శివాజీ, మాగులూరి అనిల్ కుమార్, హనుమంతరావు, భయంకర సుభాని, బాజీ, నెల్లూరు చంద్రబాబు, కంబాల వీరబాబు, వీర ప్రతాపరెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ పారా లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య స్థానిక భ్రమరా టౌన్షిప్‌లోని లక్ష్మయ్య స్టడీ సర్కిల్లో ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల పేద విద్యార్థులను పార్డ్ ఆధ్వర్యంలో పారా వెంకటపతి విద్యా దీవెన, చిన్నమ్మ చిరు దీవెన కార్యక్రమాల ద్వారా ఉచిత విద్య వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బొల్లాపల్లి మండలం పలుకూరు తండాకు చెందిన మూడవ దుర్గాబాయి బైపీసీలో తమ అకాడమీ ద్వారా చదివి 967 మార్కులు సాధించిందన్నారు, అదేవిధంగా నూజెండ్లకు చెందిన గుడిపూడి శ్రీనివాసరావు ఇంటర్ మొదటి సంవత్సరంలో 420 చెరువు కొమ్ముపాలెం చెందిన దూదేకుల మనిషా 410మార్కులు సాధించారన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించికపోయినా సమాజంలోని బాధ్యతగల మంచి వ్యక్తులు తమ అకాడమీకి తీసుకురావడం ద్వారా వారి ఉన్నత చదువుకు మంచి మార్గం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బాగవతుల రవికుమార్, పిఈటి ఝాన్సీ, ప్రొఫెసర్ రవి, డిగ్రీ విత్ సివిల్ విద్యార్థులు లక్ష్మి రోహిత్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని 15వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కుమార్తె మణికుమారి వార్డులో పర్యటించారు. ప్రతి గడపకు వెళుతూ, ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ, వారి కుటుంబలో ఒకరిగా వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ప్రజల్లో ముందుకు సాగారు. ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా గెలవాలని, అందుకు మీ సహాయ సహకారాలు ఓటు రూపంలో ఫ్యాన్ గుర్తుకు వేసి బ్రహ్మనాయుడుకు సహకరించాలని కోరారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - వినుకొండ: వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం పువ్వాడ పంచాయతీలోని కొత్త కొత్తపాలెం, పాత కొత్తపాలెం, కొండలరాయుని పాలెం, పువ్వాడ గ్రామాల నుండి వైసీపీ పార్టీ చెందిన 50 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. సోమవారం బిజెపి జనసేన బలపరిచిన టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

87 మంది వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో సోమవారం 87 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో జీఎల్ఎన్ గుప్తా తెలిపారు. అడిగొప్పల-1లో 10 మంది, అడిగొప్పల-2లో 4, ఆత్మకూరులో 4, దుర్గి-2లో 2, పోలేపల్లిలో 7, ముటుకూరు-1లో 24, ముటుకూరు-2లో 7, ఓబులేశునిపల్లెలో 29 మంది వలంటీర్లు రాజీనామాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు.

ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా?

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తుందని, ప్రధాన కూడళ్లు ఆక్రమణకు గురై నిత్యం రోడ్డు ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నా పోలీసులు పట్టించుకోరా అంటూ పలువురు పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లైన సాయి కృష్ణ హోటల్, పార్కు సెంటర్, రింగ్ రోడ్డు, నెహ్రూ నగర్ ప్రాంతాలు నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ పట్టణవాసులు మండిపడుతున్నారు. ఏదో ఒక సమయంలో ఒకరో ఇద్దరో పోలీసులు నామమాత్రంగా రహదారులపై కనబడటం మినహా మిగతా సమయంలో ఆ వైపు కన్నెత్తి చూసేవారే లేరు. ఈ సందర్భంగా పలువురు పట్టణ వాసులు మాట్లాడుతూ సాయి కృష్ణ హోటల్ నుండి రోడ్డుకిరువైపులా సాగర్ రింగురోడ్డు వరకూ షాపుల ముందు సుమారు30 అడుగుల మేర రోడ్డు ఆక్రమణలకు పాల్పడటం, చిరు వ్యాపారుల తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలను యథేచ్ఛగా బీటీ రోడ్లపై మరమ్మతులు చేయడం వంటి సన్నివేశాలు కళ్ల ముందే కనబడుతున్నా వారిపై చర్యలు తీసుకోకపోవడం, కనీసం ప్రశ్నించకపోవడం బాధాకరం. దీంతో బీటి రోడ్లు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన కాంప్లెక్స్‌లకు పార్కింగ్ సెల్లార్లను ఏర్పాటు చేయకపోవడం ఆశ్చర్యకరం. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. పాలకులు మారినా మున్సిపల్ అధికారుల తీరు మారటం లేదు. కనీసం కొత్తగా నిర్మించే భవనాలకైనా ప్రభుత్వ అనుమతులకు లోబడి నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా ట్రాఫిక్‌పై దృష్టి సారించి, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

జగన్‌పై దాడి ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై విజయవాడలో జరిగిన రాయి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ న్యాయవాదులు అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది చిట్టా విజయ భాస్కర రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తమ కార్యకర్తలను రెచ్చగొట్టటం వలనే ఈ దురాగతం జరిగిందన్నారు. ప్రజలలో జగన్‌కి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక దుర్మార్గులు రాళ్లతో దాడి చేశారన్నారు. మరో సీనియర్ న్యాయ వాది అంకాళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో భౌతికదాడులు సహేతుకం కాదన్నారు. రాళ్ళ దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బార్ అధ్యక్షులు మారూరి లింగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడిపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలన్నారు. నిరసన ప్రదర్శనలో న్యాయవాదులు అబ్దుల్ రహీం, రాజవరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-శావల్యాపురం : అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కారు మంచి గ్రామానికి చెందిన వార్డు నంబరు మల్లాపరపు ఏసు, పరిమి కోటేశ్వర రావు, మల్లాపురపు బాలకోటయ్య(గజినీ), కొండ్రు రాజేష్, మల్లాపరపు శేషా రత్నం, కొండ్రు శ్రీకాంత్ తదితర 20 కుటుంబాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీని వీడి వైసీపీలో చేరగా వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు వినుకొండ పార్టీ కార్యాల యంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమా నికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లా డుతూ గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఎంపీటీసీ మల్లాపరపు బాబురావు, వైసీపీ యువ నాయకులు బొల్లా సుబ్బారావు, వైసీపీ నాయకులు కొనంకి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-రెంటచింతల: రాష్ట్రంలో రాబోయే ఎన్ని కల్లో వైసీపీని ఓడించేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాచర్ల టీడీపీ ఇన్చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలువాయి గేట్‌లో సుడిగాలి పర్యటన చేశారు. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలవర్షం కురిపించారు. మహిళలు స్వాగతం పలికారు. 2019 ఎన్నికలలో కోడికత్తి కేసు, బాబాయి హత్యతో సానుభూతి సాధించారని బ్రహ్మారెడ్డి ఆరోపిం చారు. నేడు రాయి దాడి ఘటనతో మరోసారి గెలిచేందుకు సానుభూతి రాజకీయం చేస్తున్నారని వెల్లడించారు. ప్రజలు గమనించి ఎన్డీఏ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, నల్లబిరుదు నరసింహారావు, లింగా పున్నారావు, గోగుల సీతారెడ్డి, కాయతి రవి, పల్లెర్ల లక్ష్మారెడ్డి, పల్లెర్ల సత్యం, మాజీ సర్పంచ్ చిన్న సాంబయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, అర్జున్ రావు, నరేంద్ర, అంజి పార్టీ నేతలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి టీడీపీ నేతల సాయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని డౌన్ మార్కెట్‌లో గత ఆదివారం అనారోగ్యంతో హోటల్ మహమ్మద్ అలీ మృతి చెందాడు. మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో టీడీపీ నాయకులు సోమ వారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. జూలకంటి బ్రహ్మారెడ్డి అండగా ఉంటారని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి అప్పలరాజు, ఎరిపల్లి వెంటేశ్వరులు, మైలపల్లి శ్రీను, సిహెచ్ అప్పలరాజు, చేపల భూలోక, రమేష్ నాయుడు, గాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలో టీడీపీ పార్టీ నూతన కార్యాలయాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి, పెద కూరపాడు మండల అధ్య క్షులు అర్తిమళ్ల రమేష్ ప్రారంభించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు అత్తిపట్ల లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు పాటిబండ్ల బాలయ్య, అజ్మల్లా, పాటిబండ్ల ఉమామహేశ్వరరావు, సరిపూడి నాగేశ్వరరావు, సరిపూడి గోపి, పాటిబండ్ల పెద బాలయ్య, ఏటుకూరి రత్నబాబు, ఏటుకూరి గంగ, గర్నేని సాంబశివరావు, రాయవరపు రామారావు, ఏమినేని శ్రీనివాసరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పోలీసు అధికారిపై దాడి చేసిన వైసీపీ నేతలతో క్షమాపణ చెప్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు : పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ నేతల ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయని ఇప్పటి వరకు ప్రజల మీద దాడులు జరుగుతుంటే స్పందించని పోలీసులు, ఈ రోజు పోలీసులపైనే దాడులు జరుగుతున్న మౌనం వహించటం దేనికి సంకేతమని రాష్ట్ర వడ్డెర సాధికార కన్వీనర్ వడ్డే వెంకట్ ప్రశ్నించారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి కార్యాలయంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డే వెంకట్, మల్లె ఈశ్వరావు, తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 25000 పైన ఒడ్డెర సోదరులు ఉన్నారని, తెలుగుదేశం పార్టీ తరపున గళ్ళా మాధవి, అలాగే పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని అన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే వడ్డెరులను మొట్టమొదటి సారిగా ఎస్టీలో కలుపుతామని హామినిచ్చారన్నారు. అలాగే 50 సంవత్సరాలకే పింఛన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి బాబు, ఉప్పథల సాంబ, చెంబేటి మణికుమారి, బాబు, మల్లెల మూర్తి, ఓర్సు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.